




గురువారం 12-3-2026 పేజీ :12




# పట్టుకున్నారు....
# ఇలా వదిలే శారు

పొన్నలో రూ 10 లక్షల టేకు కలప
వివాదాస్పదంగా మారిన టేకు కలప
కేసు నుంచి తప్పించ డానికే నని ఆరోపణలు
కేసు నమోదు చేయడంలో నా న్చుడి దోరని
టైగర్ జోన్ పరిధి కలప అని ప్లేని అటవీశాఖ అధికారులు
ప్లేన్ అటవీశాఖ పరిధి వారిది అని టైగర్ జోన్ అధికారులు
ఒకరిపై ఒకరు నెట్టేసుకుంటు న్నవైనం
మాయమవుతున్న పట్టుకున్న విలువైన టేకు కలప

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 11,(ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్నగ్రామంలో ఇటీవల అటవీశాఖ అధికారు లు పట్టుకున్న టేకు కలప వి వాదాస్పదంగా మారింది. ఓ వ్యాపారి విలువైన టేకు చెట్ల ను నరికి పొన్నగ్రామానికి తీ సుకువచ్చారు. ఈ కలపను ఆయన నివాసం చుట్టూ ని లువ చేసుకున్నారు. ఈ విష యం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఆ వ్యాపారి ఇంటిపై దాడి చేసి ఆ కలపను స్వాధీనం చేసుకున్నారు. దా దాపు వారం రోజులకు పైగా ఈ టేకు కలపను పట్టుకొని అ లాగే వదిలేశారు. ఈ టేకు కల ప విలువ దాదాపు 10 లక్షల కు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇది ఓ రైతు తన పొలంలో ఉన్న టేకు చెట్లను నరికి తన సొంత అవసరా ల కు తెచ్చుకున్నాడని బుఖా యించే ప్రయత్నం చేస్తున్నారు.



11




## భారీగా గంజాయి మొక్కలు స్వాధీనం
# నలుగురు నిందితుల అరెస్ట్

ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో కే సు నమోదు
ప్రధాన నిందితుడు మిగిలిన వారిని గంజాయి ని సేవించే లా చేసి, వారి చేతనే విక్రయి స్తూ, వ్యాపారం
420 గంజాయి మొక్కలు స్వాధీనం
స్వాధీనం చేసుకున్న మొక్కల విలువ దాదాపు 42 లక్షలు
యువత గంజాయికి దూరం గా ఉండాలి
మాదకద్రవ్యాలు లేని జిల్లా కృ షికి జిల్లా పోలీసులకు సహక రించాలి
గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు
పత్రిక సమావేశంలో వివరా లను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

12



# అరకొరగా పన్నుల వసూళ్లు?అధికారుల మౌనం?

**మంచిర్యాలరూరల్ మార్చి11(ప్రజాజ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్గా రూపుదిద్దుకొని ఏడాది కలం గడిచింది. మంచిర్యాల కార్పొరేషన్ లో నస్పూర్ మున్సిపాలిటీతో పాటుగా విలీన గ్రామాలలో వివిధ రూపాలలో పన్నులు వసూలు చేయాల్సి ఉంది.ఇంటి పన్ను,నీటి పన్ను,వ్యాపార సంస్థలకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ రుసుము వంటివి బిల్ కలెక్టర్లను సమన్వయపరుస్తూ కార్పొరేషన్ అధికారులు కార్పొరేషన్కు ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 50వేల 82 అసెస్మెంట్లు జారీ చేసింది. గృహాలకు సంబంధించి 45 వేల 907,వ్యాపార సంస్థలకు సంబంధించినవి 2రెండు వేల 34 ,గృహ సముదాయాలు వ్యాపార సంస్థలను కలుపుకొని ఏర్పాటు చేసుకున్నవి 2రెండువేల41 అసెస్మెంట్లను పూర్వ మున్సిపాలిటీ విలీన గ్రామాలు నస్పూర్ మున్సిపాలిటీ అన్ని కలుపుకొని 50వేల82 అస్సెస్మెంట్లు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.కార్పొరేషన్ సంబంధించి అన్ని



పన్నులు కలుపుకొని 12 కోట్ల 12 లక్షల రూపాయలు వసూలు అయినట్లు తెలిసింది.18 కోట్ల రూపాయల పన్నులు ట్రేడ్ లైసెన్సుల పన్నులు,గృహ నిర్మాణ పన్నులు కలుపుకొని బకాయి ఉన్నట్లు తెలిసింది.దాదాపుగా 55 శాతం పన్నుల బకాయి ఉన్నట్లు అర్థమవుతుంది.కార్పొరేషన్ ఆదాయంలో పన్నులు అత్యంత ముఖ్యమైనవిగా అధికారులు పేర్కొంటున్న సందర్భంలో పన్నులు బకాయిలు ఉండడంతో అభివృద్ధి కుంటుపడే ఆస్కారం లేకపోలేదు.నిధులు లేని సమయంలో అభివృద్ధి జరగడం అసాధ్యం అనేది అధికారులకు తెలియని విషయం కాదు.ప్రభుత్వము అందించే నిధులతో పాటుగా పన్నుల ద్వారా అందే ఆదాయం సైతం కార్పొరేషన్ అభివృద్ధిలో ప్రముఖపాత్ర పోషించే అవకాశం ఉంది.

## వెలగనూరు బడిలో 'వీడ్కోలు' సంబరం.. ఆకట్టుకున్న ఆటపాటలు!

**దండేపల్లి,మార్చి 11(దండేపల్లి):** వెలగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ బుధవారం భావోద్వేగాలకు వేదికైంది. పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు (ఫేర్వెల్) అత్యంత వైభవంగా నిర్వహించారు. ఐదేళ్ల పాటు ఒకే ప్రాంగణంలో కలిసి చదివిన విద్యార్థులు, తమ విద్యా ప్రయాణంలోని మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన చదువుతోనే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఆకాంక్షించారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి, పాఠశాల కీర్తిని చాటాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో స్థిరపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆశీర్వదించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

సభా అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక



కార్యక్రమాలు అందరినీ అలరించాయి.సినీ గీతాలకు విద్యార్థులు వేసిన స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉపాధ్యాయులతో తమకున్న అనుబంధాన్ని విద్యార్థులు వేదికపై పంచుకున్నారు.అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలుపుతూ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో మద్యం దుకాణాల అవకతవకలు ఆపాలి

**మంచిర్యాల, 11,మార్చి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని మద్యం దుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్వచ్ఛంద పౌర సేవా సంస్థ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక పూలే భవన్లో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంస్థ అధ్యక్షుడు కనుకుంట్ల మల్లయ్య మాట్లాడుతూ, జిల్లాతో పాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మద్యం దుకాణాలు నిబంధనలను పాటించకుండా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. దుకాణాల ముందు మహిళలు, ఆడపిల్లలు కూడా నడవలేని పరిస్థితి నెలకొన్నదని,దీనిపై ఎక్సైజ్ శాఖ, పోలీస్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంస్థ ప్రధాన కార్యదర్శి తులా మధుసూదన్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం అనుమతించిన పర్మిట్ రూములు బార్లకు మించిన సదుపాయాలతో నడుస్తున్నాయని విమర్శించారు. అనుమతించిన విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో నిర్మాణాలు చేసి, కుర్చీలు, టేబుళ్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేసి మద్యం ప్రియులను ఆకర్షిస్తూ వారికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమన్నారు. అయినప్పటికీ ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దుకాణాల ముందు సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో వాహనాలను అడ్డగోలుగా నిలిపివేయడం



వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు కూడా నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చలానాలు విధించకపోవడం బాధాకరమని,ప్రతి మద్యం దుకాణంలో మూడు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ ) కు అనుసంధానం చేయాల్సి ఉన్నప్పటికీ అధికారులు పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. మద్యపానానికి బానిసలైన వారికి డి-అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయడం, మద్యపాన దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కూడా ఎక్సైజ్ శాఖ బాధ్యత అని గుర్తుచేశారు. అయితే జిల్లాలో ఈ కార్యక్రమాలు అమలు కావడం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి మద్యం దుకాణాల అవకతవకలను అరికట్టి ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు జరుగుతున్న ఇబ్బందులను నివారించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళలతో కలిసి ఉద్యమాలు చేపట్టి అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.



## టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన విద్యార్థులకు మెమొంటోలు అందజేత.

**జన్నారం,మార్చ్11(ప్రజాజ్యోతి):** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లు గెలుపొందిన విద్యార్థులకు బుధవారం రోజున మండల విద్యాధికారి విజయ్ కుమార్ అగ్నిమాపక మండల అధికారి శ్రీనివాసరావు చేతుల మీదుగా మెమొంటోలు అందజేశారు.టాలెంట్ టెస్ట్ లో స్లేట్ హైస్కూల్ కు చెందిన అల్వియా షిఫాలి ప్రథమ స్థానం, లిటిల్ హార్ట్స్ పాఠశాలకు చెందిన డేరిన్ సైజు,జయరాణి పాఠశాలకు చెందిన అక్షర, కేజీబీవీకి చెందిన శివాని ఆశ్రమ బాలుర పాఠశాలకు చెందిన రమేష్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు చెందిన సాయి తేజ ప్రభుత్వ సెకండరీ పాఠశాల కు చెందిన అక్షిత లు తృతీయ స్థానం సాధించగా వారికి మండల విద్యాధికారి విజయకుమార్ మండల అగ్నిమాపక సిబ్బంది అధికారి శ్రీనివాసరావు లు మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని ముందు ముందు యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అల్లం సాయి తేజ, ఉపాధ్యక్షుడు మని చరణ్, జిల్లా కమిటీ రెహమాన్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ ధరల తగ్గింపుకు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల విజ్ఞప్తి

**మంచిర్యాల, 11, మార్చి ( ప్రజా జ్యోతి ):** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల ప్రభావంతో దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల సాధారణ ప్రజలతో పాటు పెన్షన్పై ఆధారపడి జీవిస్తున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బుధవారం తెలిపారు.ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర 965 కు చేరుకోగా, ఈ ఏడాది జనవరిలో అది 905 గా ఉండేదని వారు అన్నారు. తక్కువ పెన్షన్తో జీవనం సాగిస్తున్న తమలాంటి కుటుంబాలకు ఈ ధరల పెరుగుదల భారంగా మారిందని,ఈ నేపథ్యంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలకు సబ్సిడీ కింద తక్కువ ధరకు వంట గ్యాస్ సిలిండర్ను సరఫరా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటున్నట్లు ఈ సంఘం అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కు తెలిపారు. పెన్షన్పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు గ్యాస్ ధరల పెరుగుదల "గోరు చుట్టు పై రోకలి పోటు"గా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టిలోకి తీసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అంతేకాకుండా గ్యాస్ ధరలతో పాటు పెట్రోల్, ధరలు పెరిగితే రవాణా చార్జీలు పెరిగి నిత్యవసర వస్తువుల ధరలను తట్టుకోలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎం. విజయబాబు, టి. ఉమాకర్, ఎస్. నర్సింగ్ రావు, కె. బీరయ్య, గీస కనకయ్య తదితరులు కూడా పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్లకు శాలువాలతో సన్మానం చేసిన సర్పంచ్, అధికారులు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 11 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామపంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కొమురం వందన అధికారులను కోరారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామాన్ని సందర్శించి తాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్శనలో మిషన్ భగీరథ ఇంట్రా ఏఈఈ ఆదిత్య, ఇంట్రా ఈఈ సిద్ధికి పాల్గొని గ్రామంలో తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించారు. అవసరమైన సూచనలు చేస్తూ వేసవికాలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలోని మల్టీపర్పస్ వర్కర్లను శాలువాలతో సన్మానించారు. అలాగే గ్రామపంచాయతీ పంచాయతీరాజ్ సెక్రటరీ పద్మ మరియు సాలెగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ కొమురం వందనను కూడా మిషన్ భగీరథ అధికారులు శాలువాలతో సత్కరించారు. ఈ నెల మార్చి



22న కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని రెండు గ్రామపంచాయతీలు ప్రత్యేక కార్యక్రమానికి ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. వాటిలో రెబ్బెన మండలం రాంపూర్ గ్రామపంచాయతీ మరియు ఆసిఫాబాద్ మండలం తాగేనీరు గ్రామపంచాయతీలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాలెగూడ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బామనే బండు, చాపిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల కార్పొరేషన్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా

మేయర్ ధర్ని మధుకర్‌తో ప్రత్యేక మాటామంతి

**మంచిర్యాల, మార్చి 11 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపాలిటీ ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించి రాష్ట్రంలోని ఏడు మున్సిపల్ కార్పొరేషన్లలో ఒకటిగా నిలిచింది. మొత్తం 60 డివిజన్లతో ఏర్పడిన ఈ కార్పొరేషన్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 43 కార్పొరేటర్ స్థానాలను గెలుచుకుని కార్పొరేషన్‌ను కైవసం చేసుకుంది. బీసీ రిజర్వేషన్ కింద ఉన్న మేయర్ పదవికి 32వ డివిజన్ కార్పొరేటర్, మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ధర్ని మధుకర్ ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు సన్నిహితుడిగా రాజకీయాల్లో కొనసాగుతున్న ధర్ని మధుకర్‌ను మొదటి మేయర్‌గా ఎంపిక చేయడం ఆయనపై ఉన్న నమ్మకానికి నిదర్శనంగా భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలు తదితర అంశాలపై "ప్రజా జ్యోతి" ప్రతినిధి మేయర్ ధర్ని మధుకర్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ విశేషాలు ఇలా ఉన్నాయి.

**ప్రతినిధి:** మేయర్‌గా గెలిచినందుకు మా పత్రిక "ప్రజా జ్యోతి" తరఫున మీకు శుభాకాంక్షలు.

**మేయర్:** ధన్యవాదాలు.

**ప్రతినిధి:** మీ రాజకీయ అరంగేట్రం, కుటుంబ నేపథ్యం గురించి చెప్పండి?

**మేయర్:** నా తండ్రి పేరు వెంకటేష్, తల్లి పేరు కమల. నా భార్య సుజాత. పిల్లలు హర్షవర్ధన్, బ్రాహ్మణి. 2007లో మా తల్లి తీగలపహాడ్‌లో వార్డ్ మెంబర్‌గా గెలిచారు. 2011లో ప్రస్తుత ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో అక్కడి ప్రజల సమస్యలుసీసీ రోడ్లు, బోర్‌వెల్లు, తాగునీటి సమస్యలను 15 రోజుల్లోనే పరిష్కరించారు. 2019లో బీఆర్ఎస్ పార్టీ తరఫున డైరెక్టర్‌గా పనిచేశాను. తరువాత ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకుగా పనిచేస్తున్నాను.

**ప్రతినిధి:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు మొదటి మేయర్‌గా ఎన్నిక కావడంపై మీ స్పందన?

**మేయర్:** ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆశీస్సులతో పాటు పట్టణంలో పలువురు ప్రముఖుల మధ్య పోటీ నెలకొంది. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన కార్పొరేటర్లు ఎక్కువ మంది గెలవడం కూడా నాకు



అవకాశం రావడానికి కారణమైంది. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నేను చేసిన కృషి కూడా ఒక కారణం.

**ప్రతినిధి:** మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా మారడంతో విలీన గ్రామాలకు కలిగే లాభాలు ఏమిటి?

**మేయర్:** మంచిర్యాల మున్సిపాలిటీతో పాటు వేంపల్లి, ముల్కల్ల, గుడిపేట్ తదితర గ్రామాలు కలసి కార్పొరేషన్‌గా ఏర్పడ్డాయి. కార్పొరేషన్‌లోని 60 డివిజన్లలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వార్డ్ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నాం. ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం.

**ప్రతినిధి:** పెద్ద కార్పొరేషన్‌గా మారిన నేపథ్యంలో నిధుల కొరతను ఎలా ఎదుర్కొంటారు?

**మేయర్:** మున్సిపాలిటీగా ఉన్నప్పుడు నిధుల కొరత ఉండేది. ఇప్పుడు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వ మంత్రులతో సమన్వయం చేస్తూ నిధులు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. అలాగే సింగరేణి సంస్థ డీఎంఎఫ్‌టి నిధులను కూడా సమకూర్చే దిశగా చర్యలు తీసుకుంటున్నాం.

**ప్రతినిధి:** ఇంటి పన్నులు, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ వసూళ్లలో జాప్యం ఎందుకు జరుగుతోంది?

**మేయర్:** ఈ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. అధికారులు సమన్వయం చేసుకుంటూ వసూళ్లను వేగవంతం చేస్తున్నారు. ఈ విషయంలో ప్రజలు కూడా సహకరించాలి.

**ప్రతినిధి:** నాలాలపై అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

మేయర్: కార్పొరేషన్ పరిధిలోని నాలాలపై అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులతో సమన్వయం చేస్తాం. అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతాం.



## సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలి

**ఆర్ఎల్‌సీకి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకుల వినతిపత్రం**

**మంచిర్యాల, 11, మార్చి, (ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్. సి. సి. ఎల్ )లో గుర్తింపు పొందిన కార్మిక సంఘం ఎన్నికలను త్వరితగతిన నిర్వహించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కేంద్ర కార్మిక శాఖ ప్రాంతీయ కార్మిక కమిషనర్ (ఆర్ ఎల్ సి )ను కోరారు. హైదరాబాద్‌లోని ఆర్ఎల్‌సీ కార్యాలయంలో ఆర్ఎల్‌సీ సర్వానన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో 27 డిసెంబర్ 2023న రహస్య బ్యాలెట్ (సీక్రెట్ బ్యాలెట్) విధానంలో ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించారని తెలిపారు. ఆ ఎన్నికల ఫలితాల ఆధారంగా కంపెనీ సమావేశాలు, అధికారిక కార్యక్రమాలలో గుర్తింపు పొందిన/ప్రాతినిధ్య కార్మిక సంఘానికి హోదా కల్పిస్తూ అమలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే నిబంధనల ప్రకారం ఎన్నికల తేదీ నుంచి నిర్ణయించిన రెండేళ్ల పదవీకాలం 26 డిసెంబర్ 2025 తో ముగిసిందని, ప్రస్తుతం ఆ గడువు ముగిసినందున, కొత్తగా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి ఫలితాలు వెలువడే వరకు సింగరేణిలోని అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలకు సమాన హోదా (ఈక్వల్ స్టేటస్) కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి తో పాటు ప్రధాన కార్యదర్శి కే. సురేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కృష్ణ లు పాల్గొన్నారు.

## శీతలాష్టమి సందర్భంగా రాజస్థానీ సమాజానికి చెందిన మహిళలు ప్రత్యేక పూజలు

**మంచిర్యాల ప్రతినిధి /బెల్లంపల్లి,మార్చి 11 ప్రజా జ్యోతి** శీతలాష్టమి శుభ సందర్భంగా, రాజస్థానీ సమాజానికి చెందిన కుటుం,బాలు బెల్లంపల్లి పట్టణంలోని ప్రసిద్ధ పురాతన గుంథెమ్మగుట్ట సల్ల పోచమ్మ ఆలయంలో బుధవారం భక్తితో శీతల మాతకు బసోడ చల్లని ప్రసాదం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా, వృద్ధ మహిళలు, వారి పిల్లలతో కలిసి, ఆచారబద్ధంగా పూజలు చేసి, కుటుంబ ఆనందం, శాంతి ఆరోగ్యం కోసం శీతల మాతను ప్రార్థించారు.అనాదిగా వస్తున్న ఆచారాల ప్రకారం, హోలికా దహనం తర్వాత ఎనిమిదవ రోజు శీతలాష్టమిని రోగాలు, అంటు వ్యాధుల నుండి రక్షించే దేవతగా భావిస్తారు. శీతల మాతను పూజించడం వల్ల వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని కుటుంబానికి ఆనందం అలాగే శాంతి లభిస్తుందని భక్తులు నమ్ముతారు. శీతలాష్టమి రోజు సూర్యోదయానికి ముందే ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది ఆమె ఆశీర్వాదం పొందడానికి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శించారు. ఈ పండుగ ఉత్తర భారత ప్రాంతంలో ఐక్యత భక్తిని పెంపొందిచేదని భక్తులు నమ్ముతారు.



# రంజాన్ దృష్ట్యా ఈద్గాహ్‌లు, మసీదుల్లో శుభ్రత పనులు చేపట్టాలి

**రంజాన్ ఏర్పాట్లపై కలెక్టర్‌కు వినతి**



**జైపూర్ మార్చి 10 ప్రజా జ్యోతి :** జైపూర్ :పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ఈద్గాహ్‌లు, మసీదులు, ఖబ్రస్తాన్‌లలో శుభ్రత, పారిశుధ్య పనులు చేపట్టాలని జైపూర్ మండలంలోని ఇందారం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ చెన్నూర్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను కోరారు.మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనింగ్ మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాహ్‌లు, మసీదులు, ఖబ్రస్తాన్‌లలో శుభ్రత, చెత్త తొలగింపు, పారిశుధ్య చర్యలు, తాగునీటి సౌకర్యం తదితర అవసరమైన సదుపాయాలు కల్పించాలని మహమ్మద్ ఇలియాజుద్దీన్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను వెంటనే ఆదేశిస్తూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఈద్గాహ్‌లు, మసీదులు, ఖబ్రస్తాన్‌లలో అవసరమైన శుభ్రత, పారిశుధ్య పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించినట్లు వైస్ ప్రెసిడెంట్ తెలిపారు.రంజాన్ మాసంలో ప్రజలు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని కూడా అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. చర్యలు తీసుకోవడం వల్ల నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని మహమ్మద్ ఇలియాజుద్దీన్ తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**కార్మిక, గనుల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**




**మంచిర్యాల, 11,మార్చి (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని పాత మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మార్కెటింగ్ అధికారి షహాబుద్దీన్, చెన్నూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్, డీసీసీ ప్రతినిధి రఘునాథ్ రెడ్డి తదితరులతో కలిసి మంత్రి హాజరై మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మహేష్ ప్రసాద్ తివారి, వైస్ చైర్మన్‌గా పాపిరెడ్డితో పాటు కమిటీ సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతు రుణమాఫీ పథకంలో భాగంగా 2 లక్షల వరకు రుణం ఉన్న రైతుల ఖాతాల్లో రాష్ట్రవ్యాప్తంగా 23 వేల కోట్లను జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా పథకం కింద మరో 9 వేల కోట్లను రైతులకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దేశంలోనే అత్యధికంగా రైతుల వద్ద నుంచి పంటలను కొనుగోలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణేనని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. చెన్నూర్ పట్టణంలో బస్ డిపో ఏర్పాటుకు ఉన్న భూ వివాదాన్ని త్వరగా పరిష్కరించి డిపో నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. చెన్నూర్ నుంచి హైదరాబాద్‌కు ప్రస్తుతం నడుస్తున్న బస్సులకు అదనంగా మరొక బస్సు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో నీటి పారుదల సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం అమృత్ పథకం ద్వారా నీటి ట్యాంకులు, పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. వచ్చే వేసవిలో నీటి కొరత లేకుండా 45 కోట్లతో ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నామన్నా రు. చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ట్యాంక్‌బండ్ వరకు రహదారి విస్తరణ పనులు త్వరలో ప్రారంభిస్తామని, ఈ క్రమంలో వ్యాపారస్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మున్సిపల్ పరిధిలోని 18 వార్డుల్లో నగర అభివృద్ధి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి చెన్నూర్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ ప్రతినిధులు రైతుల సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పరిష్కారం చూపాలని మంత్రి సూచించారు. రైతులకు పంట మెలకువలు, పంట మార్పిడి విధానం, వాణిజ్య పంటల సాగు, ఉత్పత్తుల విక్రయం వంటి అంశాల్లో సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి వారి సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. జిల్లాలో రైతుల కోసం ప్రభుత్వ నిర్ణయాల ప్రకారం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. వరి, పత్తి పంటలను కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతకుముందు చెన్నూర్‌లోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సందర్భంగా జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చెన్నూర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణతో కలిసి పరిశీలించారు. గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి భోజనశాల, పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి వేగవంతం చేయాలని సూచించారు.



# తాటి చెట్ల లీజుకు టెండర్లు ఆహ్వానం

**మంచిర్యాల, 11,మార్చి, (ప్రజాజ్యోతి):** తెలంగాణ తాటి టాపర్స్ సహకార ఆర్థిక సంస్థ (టీ టీ టీ ఎఫ్ సీ ) ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న తాటి చెట్ల లీజుకు టెండర్లు ఆహ్వానించినట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి తెలిపారు. తెలంగాణ తాటి టాపర్స్ సహకార ఆర్థిక సంస్థ పరిధిలో తాటి చెట్లను లీజుకు ఇవ్వడానికి టెండర్ ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి నిబంధనలు, అర్హతలు, ఇతర వివరాలు టెండర్ ప్రకటనలో ఉన్నట్లు తెలిపారు. టెండర్ ఫీజు 1000 కాగా, పాల్గొనదలచిన వారు 2 లక్షల ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈ ఎం డి ) జమ చేయాల్సి ఉంటుందని తెలిపారు. టెక్నికల్ బిడ్ అలాగే ఫైనాన్షియల్ బిడ్ విధానంలో టెండర్లు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను తెలంగాణ తాటి టాపర్స్ సహకార ఆర్థిక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, డీఎస్ఎస్ భవన్ ప్రాంగణం, మసాబ్ ట్యాంక్, హైదరాబాద్ 500028 చిరునామాకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. టెండర్ల సమర్పణకు చివరి తేదీ మార్చి 18, 2026 మధ్యాహ్నం 3 గంటల వరకు కాగా, టెక్నికల్ బిడ్లు మార్చి 20, 2026 ఉదయం 10.30 గంటలకు, ఫైనాన్షియల్ బిడ్లు అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు హైదరాబాద్‌లోని బీసీ సంక్షేమ కమిషనర్ కార్యాలయంలో తెరవనున్నట్లు వివరించారు.

# టిడిపి ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయ వ్యాఖ్యలపై ఎంపీ వంశీకృష్ణ ఆగ్రహం

**మంచిర్యాల, 11,మార్చి (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై టిడిపి ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ ఏర్పాటు చరిత్ర, ప్రజల పోరాటాలపై సరైన అవగాహన లేకుండా లావు శ్రీకృష్ణదేవరాయ మాట్లాడుతున్నారని ఎంపీ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కించపరిచేలా, తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అవమానించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాల పాటు జరిగిన ఉద్యమాలు, త్యాగాలు, నిరసనల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తుచేశారు. తెలంగాణ సాధన కోసం అనేక మంది నాయకులు, ఉద్యమకారులు పోరాటాలు చేశారని, అందులో ముఖ్యంగా కాకా, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వంటి నాయకులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ కోసం జరిగిన పోరాటాల్లో కాకా బుల్లెట్ గాయాలు కూడా తిన్నారని ఆయన అన్నారు. తెలంగాణ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందిన సమయంలో లావు శ్రీకృష్ణదేవరాయ ఎంపీగా కూడా లేరని, ఆ చరిత్ర గురించి తెలుసుకుని మాట్లాడాలని వంశీకృష్ణ సూచించారు. తెలంగాణ ఏర్పాటుపై అనవసర వ్యాఖ్యలు చేయడం కంటే ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు వస్తున్న "ఎప్స్టీన్ ఫైల్స్" అంశంపై చర్చకు ముందుకు రావాలని ఆయన సవాల్ విసిరారు. ఎప్స్టీన్ ఫైల్స్‌లో పేరు వచ్చిన బిల్ గేట్స్‌తో కలిసి చంద్రబాబు, లోకేష్ తిరుగుతున్నారని విమర్శించారు.



# సింగరేణి అభివృద్ధికి నిర్మాణాత్మక సూచనలు

**చైర్మన్‌కు టీబీజీకేఎస్ ప్రతినిధి బృందం వినతి పత్రం**



**మంచిర్యాల, మార్చి 11 (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థ ప్రగతి, సమగ్ర అభివృద్ధి దిశగా పలు నిర్మాణాత్మక సూచనలు చేస్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ప్రతినిధి బృందం సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధా ప్రసాద్ జ్యోతి కు వినతి పత్రం సమర్పించారు. ఈ సంఘం టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో ఈ సూచనలు అందజేసినట్లు నాయకులు తెలిపారు. సింగరేణి సంస్థ భవిష్యత్ దృష్ట్యా తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై సంఘం నాయకులు పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ విద్యుత్ సంస్థల వద్ద సింగరేణికి సుమారు 50 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని, వాటిని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి త్వరగా వసూలు చేయాలని కోరారు. అవసరమైతే పవర్ బాండ్ల రూపంలో కూడా బకాయిల చెల్లింపులను పరిశీలించాలని సూచించారు. అలాగే గనుల్లో బొగ్గు ఉత్పత్తిని సంస్థ స్వయంగా నిర్వహించే విధానాన్ని బలోపేతం చేయాలని, ప్రస్తుతం అమల్లో ఉన్న ఎండీఓ (మైన్స్ డెవలపర్ అండ్ ఆపరేటర్) విధానాన్ని పునఃపరిశీలించి రద్దు చేయాలని కోరారు. గనుల నుంచి విద్యుత్ కేంద్రాలకు బొగ్గు రవాణా ఖర్చు తగ్గించేందుకు అక్కడే పిట్ హెడ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుపై ఆలోచించాలని తెలిపారు. రామగుండం ప్రాంతంలో నిర్మించనున్న 800 మెగావాట్ల మూడవ యూనిట్ నిర్మాణానికి సంబంధించి ఖర్చుల చెల్లింపులు, విద్యుత్ సరఫరా ఒప్పందాలు స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కొనుగోళ్లు, కాంట్రాక్టుల కేటాయింపుల్లో పూర్తి పారదర్శకత పాటించాలని, డైరెక్టర్ స్థాయి అధికారుల ఎంపికలో అర్హతలు మరియు సేవా రికార్డులను నిష్పక్షపాతంగా పరిశీలించి నియామకాలు చేయాలని సంఘం నాయకులు కోరారు. సింగరేణి సంస్థ బలపడేందుకు ఈ సూచనలు ఉపయుక్తమవుతాయని సంఘం ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కే. సురేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరల పెంపుపై సీపీఎం నిరసన



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 11 ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. గృహ వినియోగ గ్యాస్‌పై రూ.60, కమర్షియల్ గ్యాస్‌పై రూ.115 పెంచడాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద ఖాళీ గ్యాస్ బండతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గం దినకర్ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనాలోచిత విదేశాంగ విధానాల కారణంగా గ్యాస్ ధరలు పెరిగాయని విమర్శి ంచారు. యుద్ధ పరిస్థితుల్లో ఇజ్రాయెల్, అమెరికాలకు మద్దతు ఇవ్వడం వల్ల ఇరాన్ మన చమురు ట్యాంకర్లను సముద్రంలో నిలిపివేసిందని పేర్కొన్నారు. దాని ప్రభావం గ్యాస్ ధరల పెరుగుదలగా కనిపిస్తోందన్నారు. ఇరాన్ మనకు చాలా కాలంగా మిత్రదేశమని గుర్తు చేశారు. కానీ అమెరికా మెప్పుకోసం మోదీ ప్రభుత్వం మిత్రదేశాలతో సంబంధాలను దెబ్బతీస్తోందని విమర్శించారు. రష్యా నుంచి రోజుకు 20 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకునే ఒప్పందాన్ని అమెరికా ఒత్తిడితో 10 లక్షలకు తగ్గించు కున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అలీన విదేశాంగ విధానాన్ని అనుసరించి దేశ ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం మోపే విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గుడిసెల కార్తీక్, టికానంద్, నాయకులు నిఖిల్, రాజ్‌కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు పరిమితిని 25 లక్షలకు పెంచాలి

**మంచిర్యాల, 11 మార్చి (ప్రజా జ్యోతి):** సింగరేణి విశ్రాంత కార్మికులకు పదవీ విరమణ అనంతరం సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు ద్వారా అందిస్తున్న వైద్య సహాయ పరిమితిని ప్రస్తుతం ఉన్న 8 లక్షల నుంచి 25 లక్షలకు పెంచాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు డిమాండ్ చేశారు. అలాగే నెలవారీ కనీస పెన్షన్‌ను డిఏతో కలిపి 15 వేలుగా నిర్ణయించాలని కోరారు.వరంగల్ జిల్లా హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాదర్ల ప్రకాష్ చారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సిపిఆర్ఎంఎస్ కింద వైద్య సహాయ పరిమితిని 25 లక్షలకు పెంచాలని, కనీస పెన్షన్‌ను డిఏతో కలిపి 15 వేలుగా నిర్ణయించాలని కోల్ ఇండియాను డిమాండ్ చేశారు. అలాగే మార్చి 30, 2026న ఢిల్లీలో నిర్వహించనున్న బొగ్గు పెన్షన్ దారుల ధర్నాను విజయవంతం చేయాలని పెన్షనర్లను కోరారు. సంఘం వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్. మాధవరావు మాట్లాడుతూ, బొగ్గు పెన్షనర్లు అందరూ ఐకమత్యంగా ఢిల్లీలో జరగనున్న ధర్నాకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి చిదరాల సత్యనారాయణ మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. విశ్రాంత అధికారుల మాదిరిగా కార్మికులు, ఉద్యోగులు కూడా ఐకమత్యంగా ఉండి సింగరేణి ఏరియాలోని సభ్యులందరూ కలిసి జేఏసీగా ఏర్పడి సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని సూచించారు.సమావేశంలో రామ్మూర్తి, రవీందర్ గుప్తా, సంపత్ రెడ్డి, పి. రాజయ్య, ఎం. దామోదర్ రెడ్డి, ఎం.డి. అఫ్జల్ పాషా, నలబాల దామోదర్ తదితరులు పాల్గొన్నారు. మొత్తం 45 మంది సభ్యులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.





# జనాభా లెక్కల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 11,మార్చి, (ప్రజాజ్యోతి):** జిల్లాలో జనాభా లెక్కల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంచిర్యాల నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో బుధవారం బెల్లంపల్లి సబ్‌కలెక్టర్ మనోజ్‌తో కలిసి జిల్లాలోని తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలుకావడానికి జనాభా గణాంకాలు కీలకమని తెలిపారు. జనాభా లెక్కల ప్రక్రియను సక్రమంగా నిర్వహించడం ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన లభిస్తుందని అ న్నారు. జనాభా లెక్కల నిర్వహణ, సాంకేతికత వినియోగం తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ డిజిటల్ పద్ధతిలో జనాభా గణన చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, లోపరహితంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. జనాభా గణన ద్వారా సేకరించే గణాంకాలు గ్రామ, పట్టణ, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది వంటివన్నారు.పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల ప్రణాళికలో ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని తెలిపారు.

# మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా కొండ ప్రవీణ్ కుమార్ నియామకం

**ఎస్ ఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ నిర్ణయం**

**మంచిర్యాల, 11 మార్చి (ప్రజా జ్యోతి):** ఎస్ ఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా కొండ ప్రవీణ్ కుమార్‌ను నియమించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చీరాల పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన హ్యూమన్ రైట్స్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మానవ హక్కులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అనంతరం సంస్థలో పలు పదవులకు నియామకాలు, పదోన్నతులు ప్రకటించారు. అందులో భాగంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా కొండ ప్రవీణ్ కుమార్, జిల్లా జనరల్ సెక్రటరీగా పవన్ కళ్యాణ్, కోఆర్డినేటర్‌గా శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీకాంత్, మంచిర్యాల జిల్లా ఉమెన్స్ వింగ్ సెక్రటరీగా మమతను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ జనరల్ సోలమన్ రాజుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంస్థ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు.



# పవర్ ప్లాంట్ కాలుష్యంతో గ్రామాలపై భారము





**జైపూర్, మార్చి 11 ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలో ఉన్న సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ ప్రభావంతో పెగడపల్లి గ్రామ ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారని టీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సాగర్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, దాని వల్ల ఏర్పడుతున్న కాలుష్యం గ్రామాలపై ప్రభావం చూపుతోందని అన్నారు. ముఖ్యంగా పెగడపల్లి సమీప గ్రామాల్లో బూడిద దూళి (ఫ్లై యాష్) వ్యాప్తి చెందుతూ ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.బూడిద దూళితో ఇబ్బందులు ప్లాంట్ నుంచి వెలువడుతున్న ఫ్లై యాష్ గాలిలో వ్యాపించి ఇళ్లపై, పంటలపై, చెట్లపై పడుతోందని ఉదయం ఇళ్ల ముందుభాగాన్ని శుభ్రం చేసినా కొద్ది సేపటికే మళ్లీ బూడిద దూళి పేరుకుపోతుందని తెలిపారు. దీని వల్ల రోజువారీ జీవనం కూడా ఇబ్బందిగా మారిందని మహిళలు పేర్కొంటున్నారు. ఆరోగ్య సమస్యలు గాలి కాలుష్యం కారణంగా గ్రామాల్లో శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. దగ్గు, అలర్జీలు, ఊపిరితిత్తుల సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఫ్లై యాష్ దూళి పంటలపై పడటంతో వ్యవసాయానికి కూడా నష్టం జరుగుతోందని రైతులు చెబుతున్నారు. పంటలపై దూళి పేరుకుపోవడం వల్ల దిగుబడులు తగ్గుతున్నాయని, భూమి నాణ్యత కూడా దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఇప్పటికే పంటలు సరిగా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్ కార్యకలాపాల ప్రభావంతో భూగర్భ జలాలు కూడా ప్రభావితమవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో బోర్ల నీరు మసకబారడం, నీటి రుచి మారడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని పేర్కొన్నారు .ప్లాంట్లో పనిచేసే యంత్రాల నుంచి వచ్చే శబ్దం కారణంగా రాత్రి సమయంలో కూడా ప్రశాంతంగా నిద్రపోలేకపోతున్నామని గ్రామ ప్రజలు చెబుతున్నారు. నిరంతరం వినిపించే శబ్దం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

## ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ గిరిజన విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 11 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ గిరిజన, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల కోసం పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. "పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా 10,000 పెన్నులు, 2,500 పరీక్ష ప్యాడ్లు, 2,500 వాటర్ బాటిల్స్ డివిజన్ పరిధిలోని హై స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలకు పంపిణీ చేశారు.

**సర్కిల్ వారీ పంపిణీ:**

జైనూర్ సర్కిల్ 750 మంది (జైనూర్ 450, సిర్పూర్ 230, లింగాపూర్ 70) వాంకిడి సర్కిల్ 650 మంది (వాంకిడి 400, కేరమేరి 250) రెబ్బెన సర్కిల్ 600 మంది (రెబ్బెన 340, తిర్యాని 260)

ఆసిఫాబాద్ సర్కిల్ 423 మంది చిత్తరంజన్ ఐపీఎస్ మాట్లాడుతూ: "పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల



జీవితంలో ముఖ్యమైన మైలురాయి. పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు. ధైర్యంగా, క్రమశిక్షణతో పరీక్షలు రాయాలి." కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు రమేష్, సత్యనారాయణ, సంజయ్, బాలాజీ వరప్రసాద్, ఎస్‌హెచ్‌ఓలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉండాలి: వీహెచ్‌పీఎస్ డిమాండ్

దండేపల్లి, మార్చి 11(ప్రజాజ్యోతి ): విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వికలాంగుడు చల్ల లక్ష్మీనారాయణ కుటుంబానికి ప్రభుత్వం, పెట్రోల్ బంకు యాజమాన్యం తక్షణమే భారీ నష్టపరిహారం చెల్లించి అండగా నిలవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు.దండేపల్లి మండలం మేదరిపేట పెట్రోల్ బంకు వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను బుధవారం మాదాపూర్ గ్రామంలోని వారి నివాసంలో వీహెచ్‌పీఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అండగా ఉంటామని భరోసానిచ్చారు.

**నిర్లక్ష్యం వల్లే నిండు ప్రాణాలు బలి**

ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. పెట్రోల్ బంకు యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే రెండు నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు నష్టపరిహారంతో పాటు, ఆ కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని కోరారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి బాధిత కుటుంబానికి పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ బి.వి. అప్పారావు, జిల్లా నాయకులు దేవి ప్రకాష్, మామిడి రాజశేఖర్, చిప్పకుర్తి సురేష్, దండేపల్లి మండల నాయకులు జంబోజు అశోక్, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# గో సంరక్షణ మనందరి బాధ్యత

**దండేపల్లి,మార్చి 11(ప్రజాజ్యోతి):** గోమాతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గో సంరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి గిత్తే సూర్యకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం దండేపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో గో సంరక్షణ సమితి మండల ప్రభాత్ బొమ్మెన మహేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యకాంత్ మాట్లాడుతూ.. గో సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ 9067777323 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి తమ మద్దతు తెలపాలని కోరారు. ఏప్రిల్ 27న మండల స్థాయిలో తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలం నుంచి 11 వేల సంతకాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎలుగురి వేణు, కొండ నరేష్, వనపర్తి రాకేష్, ఒడ్నాల శంకర్. నాగసముద్రం సర్పంచ్ సంధుర్కే సుగుణ, జిల్లా ఉత్తమ ప్రకృతి వ్యవసాయ మహిళా రైతు బొమ్మెన లావణ్య, ఎలుగురి కావ్య,అక్కల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు సదరం వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ కే హరిత

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 11 ప్రజా జ్యోతి :** జిల్లా కలెక్టర్ కె. హరిత బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన సదరం వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తరావు కూడా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులు శిబిర సౌకర్యాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని సూచించారు. శిబిరానికి వచ్చే వారికి త్రాగునీరు, వీల్ చైర్స్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని, ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న వారు తప్పనిసరిగా శిబిరానికి రావడం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. సదరం శిబిరాల్లో కంటి చూపు లోపం, మానసిక వైకల్యం, రక్త సంబంధిత వ్యాధులు, సికిల్ సెల్, తలసేమియా, హీమోఫిలియా, మూగ-చెవిటి, ఎముకల సంబంధిత సమస్యలపై పరీక్షలు నిర్వహించబడుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రామకృష్ణ, వైద్యులు, సిబ్బంది, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



# నావేగూడలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 11 ప్రజా జ్యోతి :** పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నావేగూడ గ్రామంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య మేడం సమన్వయంతో చేపట్టారు. కార్యక్రమాన్ని నావేగూడ సర్పంచ్ మడవి శేకు మరియు ఉప్ప సర్పంచ్ బెందరే మురళిదార్ ప్రారంభించి, పశువుల ఆరోగ్య పరిరక్షణలో టీకాల ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లాలజి పాల్గొని పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే, గ్రామస్థులు మాజీ ఉప్ప సర్పంచ్ వాడయి శంకర్, చౌరే



వెంకటేష్, లెండిగురే కోందు, శేండె శ్రీరాం, శేండే శ్రీకాంత్, శేండే సతిష్, వాడయి రాము తదితరులు హాజరయ్యారు. నిర్వాహకులు తెలిపారు, ఈ కార్యక్రమం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడడంతో రైతులకు ఆర్థిక నష్టం తగ్గుతుందని.తెలిపారు

# ఎస్టీపీపీ లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ పర్యటన

**జైపూర్, మార్చి 11: ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో బుధవారం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) బిశ్వ భూషణ్ పృష్టి పర్యటించారు.ఈ సందర్భంగా ఎస్టీపీపీ జీఎం నరసింహారావు, జీఎం (పీసీఎస్) అండ్ ఓ అండ్ ఎం ఎం. మదన్మోహన్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్లాంట్‌లో పనిచేస్తున్న వివిధ కాంట్రాక్టు ఏజెన్సీల ప్రతినిధులను పిలిపించి వారి రికార్డులను పరిశీలించారు. ప్రతి ఏజెన్సీ తమ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు ప్రతి నెల 7వ తేదీలోపు జీతాలు చెల్లించాలని సూచించారు. అలాగే కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. కొత్త కార్మిక చట్టాలపై



కూడా అవగాహన కల్పించారు. ప్లాంట్‌కు తొలిసారి విచ్చేసిన డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్‌ను జీఎంలు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎమ్‌డీ యూసఫ్, డీజీఎం (సి.ఐ) శివప్రసాద్, డీజీఎం (పర్సనల్) కిరణ్ బాబు, ఇతర అధికారులు, వివిధ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధం ప్రజాస్వామ్యాన్ని మరిచిన బీఆర్ఎస్ నాయకత్వం

**మంచిర్యాల, 11,మార్చి (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే . టి రామ రావు తాజాగా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రాహుల్ గాంధీ పై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వాస్తవాలకు విరుద్ధమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ విమర్శించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రెస్ ప్రకటన విడుదల చేశారు. 2019 లో అధికార



అహంకారంతో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను ఉపయోగించి కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 10 నుంచి 12 మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి చేర్చుకున్న విషయం ప్రజలకు స్పష్టంగా గుర్తుందని వంశీకృష్ణ అన్నారు. రాజ్యాంగ విరుద్ధ ఒత్తిడులు, అధికార దుర్వినియోగం చేసి ప్రతిపక్షాలను బలహీనపరచడం అప్పటి పాలనలో సాధారణమైందని ఆయన విమర్శించారు. మున్సిపల్, సర్పంచ్ ఎన్నికల సమయంలో అనేక ప్రాంతాల్లో సరైన పోటీ జరగకుండానే బీఆర్ఎస్ అభ్యర్థులను ఏకగ్రీవంగా గెలిచినట్లు ప్రకటించిన ఘటనలు కూడా ప్రజలు మరచిపోలేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జరిగిన ఆ చర్యలను తెలంగాణ ప్రజలు గమనించారని తెలిపారు. మన దేశం బి . ర్ . అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఆధారంగా నడుస్తోందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని వంశీకృష్ణ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించిన నాయకులను ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని అన్నారు. ప్రస్తుతం కొందరు నాయకులు చిల్లర రాజకీయాలు చేసి మీడియా దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నారని, కానీ తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పే చివరికి నిర్ణయాత్మకమని వంశీకృష్ణ స్పష్టం చేశారు.

# ఆధ్యాత్మికత తోనే మానవాళికి మనశ్శాంతి - ఆడే గజేందర్

**నేరడిగొండ మర్చి 11( ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామంలో అత్యంత భక్తి శ్రద్దలతో కనుల పండగల జరుగుతున్న సాదుసమ్మేళనానికి బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సాదువుల దర్శనం చేసుకొని వారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఇంత గొప్ప కార్యక్రమం మన ప్రాంతం లో జరగడం ఆనందంగా ఉందని ఇంత పెద్ద



సంఖ్యలో భక్తులు హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారని అన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆధ్యాత్మికత వైపు ప్రజలు అడుగులు వేయాలని ఆధ్యాత్మికత తోనే మానవాళికి మనశ్శాంతి ఉంటుందని భక్తి లోనే అసలైన శక్తి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు,భక్తులు ఉన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికులకు న్యాయం చేయాలి సిఐటియు నేతలు

**గ్రామపంచాయతీ కార్మికులకు న్యాయం చేయాలి సిఐటియు నేతలు**

**కేరమేరి మార్చ్ 11 ప్రజా జ్యోతి వా:** గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను గ్రామపంచాయతీ నిధుల నుంచే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2న జారీ చేసిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జీవో ప్రతిని దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కోకన్వీనర్ మడవి అనిల్ మాట్లాడుతూ, ఇప్పటికే చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు నెలనెలా జీతాలు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో కార్మికుల వేతనాలను గ్రామపంచాయతీ నిధుల నుంచే చెల్లించాలని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో కార్మికులపై మరింత భారం మోపే విధంగా ఉందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ప్రభుత్వం కార్మికులకు ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని, ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోవడం లేదని మండిపడ్డారు. వెంటనే జీవోను రద్దు చేసి గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీల మండల అధ్యక్షుడు తీరుసుల సంతోష్, పోర్ల స్వామి, శ్రీనివాస్ రాథోడ్, విజయ్, కంబాల శ్రీనివాస్, తొడసం బాలు, కోట్నక యాదవ్ రావు, మల్లెల వెంకటేష్, దేవరావు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకాష్ ఆధ్వర్యంలో పారిశుద్ధ స్పెషల్ డ్రైవ్

**రోడ్లపై చెత్త వేయకండి, చెత్త బండిలో వేసుకోండి: చైర్మన్ ఆకాష్ పిలుపు**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 11 ప్రజా జ్యోతి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాలుగో వార్డ్‌లో నిర్వహించిన పారిశుద్ధ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన, నాలుగో వార్డు పరిధిలో పారిశుద్ధం నిబంధనలను పరిశీలించి, ప్రజలను రోడ్లపై చెత్త వేసకుండా, కేవలం చెత్త బండిలో మాత్రమే చెత్త వేయమని సూచించారు. అలాగే, ప్రజలను సక్రమంగా సహకరించి ఆసిఫాబాద్ మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్రంలో పరిశుద్ధతలో ముందస్తు స్థానంలో నిలిపేలా చేయాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, మున్సిపల్ కమిషనర్, నాల్గో వార్డు కౌన్సిలర్ బాలకృష్ణ, ఆరుగో వార్డు కౌన్సిలర్ చిలువేరు వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు సాయి శ్రవణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## కౌటలలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ కాంగ్రెస్‌లోకి నాయకుల చేరిక

## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అత్రం సుగుణక్క, దండే విట్టల్



**మార్చి 11, సిర్పూర్(టి): నియోజకవర్గం.ప్రజాజ్యోతి ::** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కౌటల మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఎమ్మెల్సీ దండే విట్టల్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కౌటల మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆదిలాబాద్ డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ మంతయ్యతో పాటు మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు మరియు ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క,ఎమ్మెల్సీ దండే విట్టల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై నాయకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని అన్నారు. సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యమని తెలిపారు. పదవులు శాశ్వతం కావని, పదవిలో ఉన్నప్పుడు చేసిన సేవలే శాశ్వతంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేసేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పార్టీకి కట్టుబడి పనిచేయాలని, పార్టీకి ద్రోహం చేయడం కన్నతల్లికి ద్రోహం చేసినట్టేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి, రాష్ట్ర మాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్యాంరావ్,పలు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొమురం భీం జిల్లాలో ప్రాథ మిక,ప్రాథమికోన్నత పాఠశాల ల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్య బోధన

**మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్**



**మార్చి 11, సిర్పూర్ టి): నియోజకవర్గం.ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియోజకవర్గం సిర్పూర్ కాగజ్నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని 14 ప్రాథమిక, ప్రాథమి కోన్నతపాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యాబోధన కొనసాగుతున్నదని,త్వరలో మరో నాలుగు పాఠశాలల్లో ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఫండమెంటల్ లిటరసీ అదేవిధంగా న్యూమరసిలో భాగంగా తెలుగు, ఆంగ్లము, గణితము సబ్జెక్టులలో కనీస అభ్యసన సామర్థ్యాల సాధనలో వెనుకబడిన 3,4,5 తరగతుల విద్యార్థులకు విద్యాబోధన చేయడం జరుగుతుందని, దీని ద్వారా విద్యార్థులు గణితంలో గణనీయమైన పురోగతిని సాధించారని, తెలుగు, ఆంగ్లంలో కూడా అభివృద్ధిని సాగించడానికి కృషి చేయాలని,అంతేకాకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రతి విద్యార్థి యొక్క అభ్యాస వేగం మరియు సామర్థ్యానికి అనుగుణంగా నేర్చుకునే అవకాశం కలుగుతుందని, నేర్చుకునే విద్యార్థులు ముందుకు సాగవచ్చు, మెల్లగా నేర్చుకునే వారికి అదనపు సహాయం లభిస్తుందని, పాఠాల ప్రణాళిక, మూల్యాంకనం మరియు విద్యార్థుల ప్రగతిని గమనించడంలో ఏఎక్స్ఎల్ ఉపాధ్యాయులకు సహాయ పడుతుందని అన్నారు. వేర్వేరు అభ్యాససామర్థ్యాలున్న విద్యార్థు లకు కూడా సమానంగా నేర్చుకు నే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఏఐ ఆధారిత విద్య ద్వారా విద్యార్థులు భవిష్యత్ ఉద్యోగాలు మరియు సాంకేతిక ప్రపంచానికి సిద్ధమవుతారని ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్ కాగజ్ నగర్ లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్నికి హాజరైన ఉపాధ్యయులకు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ దిశా నిర్దేశం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్, రిసోర్స్ పర్సన్లు శివరాజ్, సంజయ్, మహేశ్వర్, జలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ (టి) సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో టీనేజ్ అమ్మాయికు హెచ్పివి టీకా వేసిన సిర్పూర్ (టి) శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ రావు

**మార్చి 11, సిర్పూర్ (టి): నియోజకవర్గం. ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గ హెడ్ కోటర్ సిర్పూర్ (టి) ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఈరోజు భారత ప్రభుత్వం ఇటీవల హెచ్పివి టీకా కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా టీకాను ఒక టీనేజ్ అమ్మాయికి వేసి వాక్సినే షన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ రావు. ఈ సందర్భంగా డిసిహెచ్ఎస్ డాక్టర్ అవినాష్,ప్రభుత్వ ఆసుపత్రి సుప్రిండెంట్ డాక్టర్ జోగేందర్, డాక్టర్ అనూష, సర్పంచ్ ఒడ్డేటి నాగమణి,ఉపసర్పంచ్ ప్రశాంత్ లతో కలిసి సిర్పూర్(టి) శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ రావు మాట్లాడుతూ... 14-15 సంవత్సరాల టీనేజ్ అమ్మాయిలు తప్పకుండా హెచ్ పివి వాక్సినేషన్ చేయించు కోవాలని, తద్వారా గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.సామాజిక ఆసుపత్రిని సందర్శించి అక్కడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. సిర్పూర్ సామాజిక ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడ్డాయని, మరిన్ని సేవలు ప్రజలకు అందు బాటులోకి తీసుకువస్తామని తెలిపారు. సిర్పూర్ సామాజిక ఆసుపత్రికి కంప్యూటరైజ్డ్ ఎక్స్ రే మిషన్ మంజూరు చేయించానని ఏప్రిల్ మొదటి వారంలో కొత్త ఎక్స్ రే మిషన్ ప్రారంభోత్సవానికి మళ్లీ వస్తానని తెలిపారు.





## ఎండ దెబ్బతో ఒకరి మృతి

**లక్షెట్టిపేట, మార్చి 11(ప్రజాజ్యోతి):** పట్టణంలోని గోదావరి రోడ్ కొత్త ఫ్లాట్లకు చెందిన లకావత్ గణేష్ (45 ) ట్రాక్టర్ డ్రైవర్ వడదెబ్బతో మృతి చెందినట్లు ఎస్సై గోపతి సురేష్ బుధవారం సాయంత్రం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, మృతునికి ముగ్గురు సంతానం. మృతుడు ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేసేవాడన్నారు. మృతుడు మంగళవారం మధ్యాహ్నం తన కొడుకు అయినటువంటి రాజేశ్వర్ ను ఎండ దెబ్బ తగిలిందని చెప్పి శీతలపానీయం తాగేందుకు రూ. 20 అడుక్కొని మధ్యాహ్నం ఇంటి నుండి వెళ్ళాడన్నారు. రాత్రి వరకు కూడా ఇంటికి తిరిగి రాలేదని, బుధవారం ఉదయం తన తండ్రి శవం మహానంద టాకీస్ వెనకాల ఇటిక్యాల చెరువు ఒడ్డున ఉందని స్థానికులు చెప్పడంతో వెళ్లి చూసరికి ఆయన మృతి చెంది ఉన్నాడన్నారు. వడదెబ్బ తగిలి బహిర్భూమికి వెళ్లి అక్కడే కుప్పకూలి చనిపోయాడని, మృతుని కొడుకు లకావత్ రాజేశ్వర్ ఫిర్యాదు చేయడంతో ఏఎస్ఐ అన్వర్ హుస్సేన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురుకుల కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమం

**మంచిర్యాల, 11,మార్చి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 6 రోజు కార్యక్రమంగా పర్యావరణ పరిశుభ్రత సుందరీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటించడం, తరగతి గదులను శుభ్రపరచి సుందరీకరించడం చేపట్టారు. కళాశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే కళాశాల పరిసర ప్రాంతాల్లో చెత్త బకెట్లు ఏర్పాటు చేసి వ్యర్థాలను తొలగిస్తూ పరిశు భ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనూష మాట్లాడుతూ, పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు తమ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా ప్రకృతిని కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు శైలజ, ఇతర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతతో పాటు పర్యావరణంపై చైతన్యం పెంపొందుతుందని అన్నారు.



# భయానికి బై చెప్పండి

- ఒత్తిడిని అధిగమిద్దాం-గెలుపును అందుకుదాం
- ప్రణాళిక బద్ధంగా చదివితే పరీక్షలు పాస్
- ఆత్మ న్యూనత వద్దు-ఆత్మవిశ్వాసమే ముద్దు
- పోటీ పరీక్షల నిపుణులు. రమణ గౌడ్ గొడిసెల, అల్లం సాయి కృష్ణ

**బోథ్, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ , కెరీర్ గైడెన్స్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్, కెరీర్ గైడెన్స్ నిపుణులు అల్లం సాయి కృష్ణ, రమణ గౌడ్ గొడిసెల లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 వ తరగతి పరీక్షలు సమీపించిన నేపథ్యంలో విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావద్దని ప్రశాంతంగా ఉంటూ పరీక్షలకు హాజరు కావాలని తెలిపారు. పరీక్షల సమయంలో ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి మార్కులు వస్తాయని తెలిపారు. ప్రతి సబ్జెక్ట్ ను బట్టి పట్టకుండా క్షుణ్ణంగా అర్థం చేసుకుంటూ చదవాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని



అర్థం చేసుకుంటూ అత్యధిక మార్కులు సాధించి వారిని గర్వ పడేలా చేయాలని కోరారు. చదువుతున్న సమయంలో పాటించాల్సిన సూత్రాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరీక్షలు అయ్యే వరకు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. పదో తరగతి తర్వాత ఇంటర్మీడియట్లో తీసుకోవాల్సిన కోర్సులు వాటికి భవిష్యత్ లో ప్రైవేట్ , ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బద్దం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ శైలజ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే

**నిర్మల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో డిసిసి , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ మార్చి 11 (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల్లోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పై ఉందని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ లో జరిగింది ఈ సందర్భంగాజిల్లా డిసిసి అధ్యక్షులు , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు ఇటువంటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన నూతన మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించామని అన్నారు ఇటీవలే జరిగిన డిసిసి 10 రోజుల శిక్షణ కార్యక్రమంలో , కార్యకర్తల ఎదుగుదల పార్టీ నాయకుల బాధ్యత అని కాంగ్రెస్ అగ్ర నాయకులు తెలిపారని , ప్రతి ఒక్కరిని కష్టపడుతున్న కాంగ్రెస్ నాయకులను కాపాడాల్సిన బాధ్యత అధ్యక్షులదే అని దిశ నిర్దేశం చేశారన్నారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి



రెండేళ్లు పూర్తయిన , ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లోకి చేరడం లేదని అన్నారు మన పార్టీ మన కుటుంబం , కార్యకర్తలే పార్టీకి బలం , కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి పార్టీలో తగిన స్థానం ఉంటుంది , ఎవరు నిరాశ చెందవద్దని పార్టీ కోసం శ్రమించే వారిని కాపాడుకోవడం మా బాధ్యత అని అన్నారు రానున్న ఎన్నికల్లో ప్రజల్లో ఉందాం , కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం అని జిల్లా అధ్యక్షులు బొజ్జుపటేల్ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రావ్ ఇంద్రకరణ్ రెడ్డి అనుబంధ సంఘ నాయకులు , నూతన కాన్సిలర్లు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక

**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 11 ( ప్రజా జ్యోతి ):** తలమడుగు మండలం ఝరి -పూనగూడ ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల లో ఉపాధ్యాయులు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా బుధవారం ఆశ్రమ పాఠశాలలో చెత్తాచెదారాన్ని తొలగించి పాఠశాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తహసిల్దార్ ప్రభాకర్ మరియు జిపిఓ వామన్ మరియు విఆర్ఏ సంతోష్ పాల్గొని పాఠశాలను తనిఖీ చేశారు.పాఠశాలలో ఉన్న ఆవరణను,వంటగదిని తనిఖీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ బాధ్యులుగా తీసుకుంటూ ఏమంటుంది అందరూ బాధ్యతగా తీసుకుంటూ అందరూ బాధ్యతగా తీసుకుంటూ ఆవరణలో ఉన్న చెత్త చెదారాన్ని



తొలగించి శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం సాంబన్న, ఫిజికల్ డైరెక్టర్ రాథోడ్ శ్రీనివాస్, భోజారెడ్డి,పోతన్న, సుంగు, రమేష్, ధరమ్ సింగ్, గంగయ్య, ప్రభాకర్, కమలాకర్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సాధు సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే - అనిల్ జాదవ్

**-మనం ధర్మాన్ని కాపాడితే - ధర్మమే మనల్ని కాపాడుతుంది**

**నేరడిగొండ 11 మార్చి( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామంలో జరుగుతున్న వేదాంత విజ్ఞాన మహా సభలు, సాధు సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శివానంద భారతి స్వాములవారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం చేస్తామని కోరుకొని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని మొట్టమొదటగా కలిసి తెలియజేయగానే ధైర్యంగా ఉండండి అని ధైర్యం చెప్పి ఈయొక్క సమ్మేళనానికి అండగా నిలిచారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ఘనంగా సన్మానించి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. శివానంద భారతి స్వామితో కలిసి సాకారం అందించాలని కోరారు. కానీ నా సాకారం కాదు దేవుడి ఆశీర్వాదంతోనే మీతో ఒకడిగా మీలో ఒకడిగా ఉంటానన్నారు. ఋషులు ఎన్నో తపస్సులు చేసి ధర్మాన్ని కాపాడుతున్నారని వారి మార్గదర్శనమే మనకు నిదర్శనమని అన్నారు. మనం ధర్మాన్ని కాపాడితే ధర్మమే జతీఅంజూఎ కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

**ఖానాపూర్ మార్చి 11( ప్రజా జ్యోతి ):** బాధితులు ఎలాంటి సమస్యలున్న ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో నిర్వర్తించుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 11 మంది అర్జీదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ జిల్లా కేంద్రానికి రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు. పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.



# రైతుల పక్షపాతికే పట్టం కట్టాలి



**బోథ్, మార్చి 11 (ప్రజా జ్యోతి):** బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఈసారి బీసీ జనరల్ వర్గానికి కేటాయించబడినట్లు వ్యవసాయ శాఖ వర్గాల నుంచి సమాచారం అందినట్లుగా స్థానిక నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి వివిధ మండలాల నుండి పలువురు నాయకులు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, బోథ్ ప్రాంతంలో బీసీ వర్గానికి చెందిన బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన చట్ల ఉమేష్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. బోథ్ నియోజకవర్గంలో ప్రజా సేవలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా చట్ల ఉమేష్ మంచి పేరు సంపాదించుకున్నారు. గతంలో ఎక్స్ ఎం పి టి సి పాక్స్ డైరెక్టర్‌గా పనిచేసిన ఆయన రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ రైతుల నమ్మకాన్ని పొందారు. ప్రత్యేకంగా రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో అనేక వ్యవసాయ భూములకు చేరుకునేలా గ్రావెల్ రోడ్లు వేసినట్లుగా రైతులు పేర్కొన్నారు. అలాగే రైతులకు రాకపోకలు సులభంగా ఉండేందుకు కల్వర్టులు నిర్మించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. దీంతో అనేక గ్రామాల రైతులు తమ పంట పొలాలకు సులభంగా చేరుకునే అవకాశం కలిగిందని రైతులు తెలిపారు. అయితే, కొంతమంది వర్గాలు ఈ పదవిని బీసీలకు కాకుండా జనరల్ కేటగిరీకి మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చలు కూడా వినిపిస్తున్నాయి. దీనిపై బోథ్ ప్రాంతంలోని బీసీ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే బీసీ జనరల్‌గా నిర్ణయించబడిన ఈ పదవిని మార్చకుండా బీసీలకు న్యాయం చేయాలని బీసీ వర్గాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# డయాలసిస్ సెంటర్ మంజూరు

**-బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**రోగులను పలకరించి - ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని**



**బోథ్, మార్చి 11 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా మంజూరు అయిన డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కొరకు గదులను లను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని కిడ్నీ బాధితులకు సౌకర్యార్థం డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో గల రోగులతో మాట్లాడి నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రూ. 50 లక్షలతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని కిడ్నీ బాధితులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. త్వరలోనే ఆసుపత్రి భవనం కూడా అందుబాటులోకి వస్తుందని ఎవరు కూడా పట్టణాలకు వెళ్లే పరిస్థితి రాదని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# దేశాభివృద్ధికి జనగణనే దిక్సూచి

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 11, (ప్రజా జ్యోతి):** దేశాభివృద్ధి, భవిష్యత్ ప్రణా ళికల రూపకల్పనకు పకడ్బం దీగా జరిగే జనగణనే దిక్సూ చిగా ఉంటుందని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) యువరాజ్ మర్మాటే అ న్నారు. బుధవారం ఆదిలా బాద్ కలెక్టరేట్ సమావేశ మం దిరంలో నిర్వహించిన “భారత జనగణన2027” కు సంబం ధించిన జిల్లా, డివిజన్, మం డల స్థాయి అధికారుల మూ డు రోజుల శిక్షణా కార్యక్రమా న్ని ఆయన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్. రాజేశ్వర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పి ఓ మాట్లాడు తూ, జనగణన నుండి జన కల్యాణం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమా న్ని చేపట్టిందన్నారు. క్షేత్ర స్థా యిలో సేకరించే సమాచారం భవిష్యత్తు సంక్షేమ పథకాల కు ఆధారమవుతుందని, అం దువల్ల ఎక్కడా పొరపాట్లు లే కుండా గణన చేపట్టాలని సూ చించారు. ముఖ్యంగా మారు మూల గిరిజన తండాల్లో ఏ ఒక్క ఇల్లు కూడా మిగలకుం డా గణన నిర్వహించాలన్నా రు. అదనపు కలెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రా ష్ట్రం ఏర్పడిన తర్వాత జరు గుతున్న మొట్టమొదటి జనగ ణన ఇదని తెలిపారు. దేశం లో ఇది 16వ జనగణనగా నిర్వహించబడుతుందని చె ప్పారు. ఈ ప్రక్రియ రెండు దశ ల్లో జరుగుతుందని వెల్లడిం చారు. మొదటి దశలో భాగం గా హౌస్ లిస్టింగ్ ప్రక్రియ మే 11, 2026 నుంచి జూన్ 9, 2026 వరకు జరుగుతుందని తెలిపారు. ఇందులో ఇంటి ని ర్మాణం, వసతులు, కుటుంబ యజమాని వివరాలు తదిత రంగా 33 అంశాలపై సమా చారం సేకరిస్తారని చెప్పారు. రెండో దశగా జనాభా గణన ఫిబ్రవరి 2027లో నిర్వహించి, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని వివరిం చారు.దేశంలో తొలిసారిగా ఈసారి జనగణనను పూర్తి స్థాయిలో డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు అధికా రులు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్ ద్వారా గణన చేపట్టడంతో పాటు, ప్రజలు తమ వివరాలను తా మే స్వయంగా ఆన్‌లైన్‌లో న మోదు చేసుకునే సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నా రు. గణన ప్రారంభానికి 15 రోజుల ముందే ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి రానుంది. ఈ శిక్షణా కార్యక్రమంలో హైద రా బాద్ జనాభా గణన విభాగం గణాంక అధికారులు ఆదెపు వినయ్, వై. జంగయ్యలు అధి కారులకు శిక్షణ ఇచ్చారు. ప్ర తి మండలంలోని రెవెన్యూ గ్రా మాలు, వార్డులను గణన బ్లా కులుగా ఎలా విభజించాలనే అంశాలపై అవగాహన కల్పిం చారు. మార్చి 13 వరకు ఈ శిక్షణ కొనసాగనుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రవీందర్ రాథోడ్, డీపీ ఓ రమేష్, తహసీల్దార్లు, ఎంపీ డీఓలు, వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.





# తాగునీటి సమస్య పరిష్కారం

**బోథ్, మార్చి 11 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని మైసమ్మ గల్లీ లో నూతన శివాలయం నిర్మించారు. దీంతో అక్కడ భక్తుల కు నీటి సమస్య తలెత్తడంతో ఆలయ భక్తుల అభ్యర్థన మేరకు బోథ్ గ్రామ సర్పంచ్ కుర్మే అన్న పూర్ణ మహేందర్ అక్కడి నీటి సమస్య ను తెలుసుకొని వెంటనే స్పందించి మంచి నీటి కుళాయి సొంతంగా 250 మీటర్ల పైపు లైన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాలిక్ రమేష్ ,జై నారాయణ,ప్రకాష్, శేఖర్, యం శేఖర్.మల్లేష్ ,చంపత్, పాటిల్ వికాస్. మహేందర్ పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ



**బోథ్, మార్చి 11 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కౌట బి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ల ప్యాడ్లు పెన్నులను సింగడి ఇంద్రకరణ్ రెడ్డి అనే యువకుడు పంపిణీ చేశారు. ముఖ్యంగా తన తండ్రి సింగడి విలాస్ రెడ్డి జ్ఞాపకార్థం పంపిణీ చేసినట్లుగా పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం. పన్నాల శశిధర్ రెడ్డి, బాడల శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రారంభిస్తున్న - సర్పంచ్



**నేరడిగొండ, మార్చి 11( ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి ( ఎఫ్ ఎం డి ) నివారణ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆలేటి నీలిమ రవీందర్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు మరియు వర్షాకాలం సమయంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ వ్యాధి వల్ల పాడి రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉన్నందున ముందస్తుగా టీకాలు వేయించడం ద్వారా పశువులను రక్షించుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకా సదుపాయాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఆలేటి నీలిమ రవీందర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గులాబ్ సింగ్, పశువైద్య విస్తరణాధికారి వెంకన్న, అసిస్టెంట్ శివ ప్రసాద్, గోపాల మిత్ర కూన సురేష్, రైతులు సంతోష్, ప్రేమ్ సింగ్ పాల్గొన్నారు.

# పట్టుకున్నారు.... ఇలా వదిలేశారు



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 11,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న గ్రామంలో ఇటీవల అటవీశాఖ అధికారు లు పట్టుకున్న టేకు కలప వి వాదాస్పదంగా మారింది. ఓ వ్యాపారి విలువైన టేకు చెట్ల ను నరికి పొన్న గ్రామానికి తీ సుకువచ్చారు. ఈ కలపను ఆయన నివాసం చుట్టూ ని లువ చేసుకున్నారు. ఈ విష యం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఆ వ్యాపారి ఇంటిపై దాడి చేసి ఆ కలపను స్వాధీనం చేసుకున్నారు. దా దాపు వారం రోజులకు పైగా ఈ టేకు కలపను పట్టుకొని అ లాగే వదిలేశారు. ఈ టేకు కల ప విలువ దాదాపు 10 లక్షల కు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇది ఓ రైతు తన పొలంలో ఉన్న టేకు చెట్లను నరికి తన సొంత అవసరా ల కు తెచ్చుకున్నాడని బుకా యించే ప్రయత్నం చేస్తున్నా రు. పెద్ద ఎత్తున టేకు చెట్లను నరికి ఆ కలపను తన ఇంటి పరిసర ప్రాంతాల్లో నిలువ చే సుకోగా కొందరు గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు స మాచారం అందించారు. ఈ మేరకు అటవీశాఖ అధికారు లు దాడి చేసి ఆ కలపను స్వా ధీనం చేసుకుని వాటికి అట వీశాఖ కు చెందిన నెంబర్లను సైతం వేసి అక్కడే వదిలేశా రు. అయితే ఈ కలప ఇప్పు డు వివాద స్పందగా మారు తుంది. దీనిపై అటవీశాఖ అ ధికారులు అనేక రకాలుగా సమాదానాలిస్తున్నారు. తమ కు సమాచారం వచ్చిన వెంట నే పొన్న గ్రామంలోని మైతాబ్ అనే వ్యక్తి ఇంటి పరిసర ప్రాం తంలో ఈ విలువైన టేకు కల పను పట్టు కున్నామని, కానీ ఆ కలప మా పరిధి కాదని ప్లే న్ రేంజ్ అటవీశాఖ అధికారు లు స్పష్టం చేస్తున్నారు. అది టైగర్ జోన్ పరిధిలోనిదని చె తులెత్తిస్తున్నారు. టైగర్ జోన్ అధికారులు కూడా ఆ విధం గానే మాది కాదని చేతు లెత్తే స్తున్నారు. ఇది మాది కాదని అది ప్లేన్ అటవీ రేంజ్ వారి ప రిధిలోకి వస్తుందని టైగర్ జోన్ అటవీశాఖ అధికారులు చేతు లెత్తేసి దాటవేస్తున్నారు. ఈ కలప ఇప్పుడు వివాదాస్ప దంగా మారడంతో చర్చనీ యాంశమవుతుంది. ఓ రైతు తన వ్యవసాయ భూమిలో ఉ న్న టేకు చెట్లను ఎలాంటి అ నుమతులు లేకుండా నరికి తన సొంత పనులకు ఉప యోగించుకునేందుకు పొన్న గ్రామం లోని తన నివాసానికి తీసుకువచ్చాడని, అనుమ తులు లేని కారణంగా ఈ కల పను పట్టుకోవడం జరిగిందని అటవీశాఖ అధికారులు చెప్పే సి దాటవేసే ధోరణిని అవలం బిస్తున్నారు. ఈ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు దా డులు చేసే సమయంలో విలు వైన టేకు కలప లభించి నట్ల యితే ఆ కలపను పట్టుకున్న వెంటనే అటవీ రేంజ్ కార్యాల యానికి తరలిస్తారు. కానీ ఇ క్కడ పట్టుకున్న వారం రోజు లకు పైగా గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు కూడా ఆ కలప ను కలప స్థావరాలకు గాని అటవీ కార్యాలయాలకు గాని తరలించకపోవడం పలు అ నుమానాలకు దారితీస్తోంది. ఇందులో నుంచి విలువైన టే కు దుంగలు మాయం అవు తూనే ఉన్నాయి. దాదాపు రూ 10 లక్షల పైగా విలువగల ఈ టేకు కలపను పట్టుకున్న ట్లు గ్రామస్తులు తెలిపారు. అ యితే దీనిని అటవీ శాఖ అధి కారులు కేసు నమోదు చేయ కుండా ఓ రైతుకు చెందినవని బుకాయించే ప్రయత్నం చేస్తు న్నారని గ్రామస్తులు విలేకరుల దృష్టికి తీసుకువచ్చారు. అ యితే ఇందులో కొందరు రాజ కీయ నాయకులు కూడా పైర వి చేసి కేసు నుంచి ఆ వ్యాపా రిని తప్పించే ప్రయత్నం చేస్తు న్నట్లు తెలుస్తోంది. పట్టుకున్న టేకు కలపను అటవీశాఖ కా ర్యాలయానికి ఎందుకు తర లించలేదని సర్వత్ర ప్రశ్నలు ఉ త్పన్నమవుతున్నాయి. ము డుపుల కోసమే అటవీ శాఖ అధికారులు కాలయాపన చే స్తున్నారని ప్రధాన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ అధికారి పెద్ద మొత్తంలో ఈ కలపను కేసు నమోదు చేకుంయడా వ దిలేయడానికి డబ్బులు డి మాండ్ చేస్తున్నట్లు ఆరోపణ లు ఉన్నాయి. డీల్ కుదరక పోవడం వల్ల ఈ కలపను అ లాగే వదిలేశారని, కొందరు రా జకీయ నాయకులు అటవీ శాఖ అధికారుల మధ్య డీల్ కుదిరిచ్చే యత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ కలప తరలిం చేందుకు సిద్ధం చేసుకున్న వ్య క్తి మధ్య రాజీ ఒప్పందం కుదు రుస్తున్నట్లు సమాచారం. ఓ వ్యాపారి అటవీశాఖ అధికా రులు చెప్పినంత డిమాండ్ కు ఒప్పుకోకపోవడం వల్ల ఆ కల పను అలాగే వదిలేసి ఉంచిన ట్లు తెలుస్తోంది. డీల్ కుదరక పోవడం వల్లనే ఆ కలపను ర హస్యంగా దాచి పెట్టినట్లు తె లుస్తోంది. ఓ అమాయక పేద రైతు కూలీ ఇంటి సమీపంలో ఈ కలపను నిల్వ చేశారు. పె ద్ద ఎత్తున ఉన్న ఈ టేకు దుం గలను అందులో నుంచి మా యం చేస్తున్నారు. అయిన ప్ప టికీ అటవీశాఖ అధికారులు ఈ కలపపై మౌనం వహిస్తు న్నారు. ఓ అధికారి మాత్రం ఈ పట్టుకున్న కలపపై విచా రణ జరుగుతుందని సమా ధానం చెబుతూ దాటవేస్తు న్నారు. మాది కాదంటూ మా ది కాదు అని దాటవేసే ధోరణి ని అవలంబిస్తున్నారు. తప్పు ఆ కలపను అటవీశాఖ కా ర్యాలయానికి తరలించలేక పోతున్నారు. కనీసం కేసు న మోదు చేయకపోవడం, ఆ కలపకు రక్షణ కూడా కల్పించ లేకపోవడం పలు అనుమా నాలకు దారితీస్తోంది. ఇలా పట్టుకున్నారు, అలా వదిలేశా రు కానీ ఈ టేకు కలపపై ఎ లాంటి నిర్ణయం తీసుకోలేకపో తున్నారు. దీనిని రహస్యంగా బయటకు పొక్కకుండా ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప ట్టుకున్న కలపను ఆ వ్యాపారి కే వదిలేసే ప్రయత్నం చేస్తున్న ట్లు తెలుస్తోంది. ఇందులో పెద్ద ఎత్తున చేతులు మార బోతు న్నట్లు సమాచారం. ఏది ఏమై నప్పటికీ పెద్ద మొత్తంలో పట్టు కున్న ఈ టేకు కలప ను అలా గే వదిలేయడం పట్ల అనేక అ నుమానాలకు దారితీస్తుంది. ఈ పట్టుకున్న కలప పై స్పష్ట త ఇవ్వాల్సిన అటవీ శాఖ అ ధికారులు ఏమాత్రం వివరాలు బయటకు పొక్కకుండా రహ స్యంగా దాచి పెడుతున్నారు. ఉన్నతాధికారులు ఈ అక్రమ కలపపై దృష్టి సారించి కలప ను రేంజి కి తరలించే ప్రయ త్నం చేయాలని, కేసు నమో దు చేసి వివరాలు బయట పె ట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

**నేరడిగొండ మార్చి 11:** ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం నేరడిగొండ పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్" సద్దం ను కలిసి ఆశా కార్యకర్తలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ గత మూడు నెలలుగా తమకు జీతాలు రావడం లేదని, కుటుంబ పోషణ చాలా భారంగా ఉందని అన్నారు. తమకు జీతాలు వచ్చేంతవరకు తమ విధులను బహిష్కరించి,రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో సమ్మె చేపట్టబోతున్నామని, తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు భూతి పుష్పల, భానుతేజ,సంధ్య, సుజాత, సంధ్య,జయమ్మ,లావణ్య, లలిత,శ్రీలత, పూలాబాయి, కమలాబాయి, భూలక్ష్మి, లక్ష్మి, గంగామణి, పాల్గొన్నారు.

## అంగన్ వాడిల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యేకి - వినతి



**నేరడిగొండ మార్చి 11 (ప్రజాజ్యోతి ):** నెరడిగొండ మండల అంగన్ వాడి అసోసియేషన్ సభ్యులు ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంగన్ వాడిల తరఫున అసెంబ్లీలో ప్రస్తావించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అంగన్ వాడిలకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున అండగా ఉంటామని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 1. ప్రి ప్రైమరిని అంగన్ వాడిల ద్వారానే నడిపించాలని. 2. కనీస వేతనం రూ. 26,000/- చెల్లించాలని, 3. రిటైర్మెంట్ టీచర్లకు 2 లక్షలు, ఆయాలకు 1 లక్ష చెల్లించాలని డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు.

## పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి కృషి

**బోథ్, మార్చి 11 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి నిధులను అందించనున్నట్లు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హామీ ఇచ్చినట్లుగా సంఘం నాయకులు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు తెలుపుతూ నూతన ఆలయం నిర్మాణం కొరకై జెసిబి సహాయంతో తొలగిస్తున్న సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే ఆలయాన్ని సందర్శించి పట్టణ పద్మశాలి సంఘ భవనానికి 10 లక్షల రూపాయలు సిడిఎఫ్ నిధులనుండి మంజూరు ఇస్తానని పద్మశాలి సంఘం నాయకులకు హామీ ఇచ్చినట్లుగా తెలిపారు



# భారీగా గంజాయి మొక్కలు స్వాధీనం

# నలుగురు నిందితుల అరెస్ట్



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 11, (ప్రజా జ్యోతి):**

ఎ1) పవర్ మాధవ్, తండ్రి: ఆనంద్రావు, వయసు: 55 సంవత్సరాలు, నివాసం: సో న్పల్లి గ్రామం, సిరికొండ మండలం, ఆదిలాబాద్ జిల్లా.

ఎ2) ఆత్రం దత్తాత్రి, తండ్రి: ఆత్రం మాధవ్, వయసు: 23 సంవత్సరాలు, నివాసం: ఇచ్చోడ గ్రామం, ఆదిలాబాద్ జిల్లా. ఎ3) షేక్ ముజాయిద్, తండ్రి: షేక్ జావీద్, వయసు: 24 సంవత్సరాలు, నివాసం: ఇంద్రానగర్, ఆదిలాబాద్ (ప్ర స్తుతం ఇచోడ గ్రామం).ఎ4) షేక్ ఆరిఫ్, తండ్రి: షేక్ ఫకీర్ మహమ్మద్, వయసు: 42 సంవత్సరాలు, నివాసం: ఇచోడ గ్రామం, ఆదిలాబాద్ జిల్లా.

నేను నిందితులపై కేసు నమో దు చేసినట్లు పోలీసులు వెల్ల డించారు. జిల్లా వ్యాప్తంగా గం జాయి నిర్మూలనే లక్ష్యంగా, గంజాయి రహిత జిల్లాగా ని ర్మించేందుకు చేస్తున్న జిల్లా పో లీసుల కృషికి ప్రజలు ప్రతి ఒక్కరు సహాయ సహకారా లందించాలని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ తెలిపారు. యువత ప్రజలు గంజాయి బారిన పడకూడదని, గంజా యికి దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల వల్ల జీవితా లు నాశనం అవుతాయని గుర్తు చేశారు. సోమవారం ఇ చ్చోడ మండలం హీరాపూర్ గ్రామంలో ప్రధాన నిందితుడు ఏ వన్ పవర్ మాధవ్ సోంపల్లి సిరికొండ గ్రామానికి చెం దిన వ్యక్తి ఇచ్చోడ మండలం హీరాపూర్ గ్రామం లో తొమ్మి ది ఎకరాల వ్యవసాయ భూమిలో శనగ పంట మధ్యలో గంజాయి పండిస్తున్నాడని, విశ్వసనీయ సమాచారం మే రకు సోమవారం ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలోని బృందం దా డి చేయగా నలుగురి వద్ద గం జాయి లభ్యమైనట్టు తెలిపా రు. ప్రధాన నిందితుడు ఏ వన్ వద్ద 390 గంజాయి మొక్క లు, మిగిలిన వారి వద్ద తలా పది గంజాయి మొక్కలు ల భ్యమైనట్టు తెలిపారు. ఈ నలుగురికి గంజాయి సేవించి అలవాటు ఉన్నందున వారు గంజాయిని పండిస్తూ అదే విధంగా గంజాయి ద్వారా అధిక లాభాలు పొందాలనే దు రుద్దేశంతో ప్రధాన నిందితుడు ఏ వన్ పవర్ మాధవ్ మిగిలి న వారికి గంజాయి తాగడానికి ఇస్తూ, జాతీయ రహదారి వద్ద ప్రయాణిస్తున్న లారీలకు అమ్ముతూ ఉండమని చెప్పే వాడు అలా అమ్మిన డబ్బుల నుండి 500 రూపాయలను మిగిలిన నిందితులకు ఇవ్వడం, వారి జల్సాలకు గంజా యిని ఇస్తూ, ప్రధాన నిందితుడు గంజాయి వ్యాపారం కొన సాగుతూ ఉండగా జిల్లా పోలీసులు దానిని అడ్డుకొని నిం దితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జ రుగుతుందని తెలిపారు. వీరందరూ పథకం ప్రకారం గంజా యిని పండిస్తూ, అమ్ముతూ, సేవిస్తూ జల్సాలకు పాల్పడే వారని తెలిపారు. పట్టుపడ్డ గంజాయి మొక్కలు దాదాపు 420 ఉండగా వాటి విలువ బహిరంగ మార్కెట్లో 42 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాను గంజాయి రహిత జి ల్లాగా నిర్మించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని వాటికి ప్రజలు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహ కారాలు అందించాలని గం జాయి కి సంబంధించిన ఎ లాంటి సమాచారం అయినా 8712659973 నెంబర్ కు వా ట్సప్ ద్వారా సమాచారం అం దించాలని తెలిపారు. సమా చారం అందించిన వారి వివ రాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఇప్పటివరకు త మ పొలాలలో గంజాయి పండించిన 40 వ్యక్తులకు రైతు బంధు, ప్రభుత్వ పథకాలు వర్తించకుండా సిఫారసు చేయ డం జరిగిందని తెలిపారు. అనుమానం ఉన్న వ్యక్తులపై గంజాయి టెస్టింగ్ కిడ్స్ ద్వారా పరీక్షలు నిర్వహించడం జరు గుతుందని తెలిపారు. ఇప్పటి వరకు 30 మంది పై గంజాయి టెస్టింగ్ కిట్స్ ద్వారా కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి రుత్విక్ సా యి కొట్టే, ఇచ్చోడ సీఐ బం డారి రాజు, ఎస్ఐ రమేష్ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.





## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతగా కొనసాగించాలి

**లక్ష్మణ చాంద, మార్చ్ 12 (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతగా కొనసాగించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం రోజున మండలంలోని పొట్టపల్లి (కె)గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామస్తులతో శ్రమదానం చేసి అనంతరం నర్సరీని సందర్శించి మొక్కల నిర్వహణ ఎలాంటి మొక్కలు నర్సరీలో పెడుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు. అలాగే కొన్ని టేకు మొక్కలు పెట్టాలని వారికి సూచించారు. నర్సరీ నిర్వాణ చాలా బాగుందని వారిని అభినందించారు. అనంతరం మహిళలతో చర్చించి మీకు ఏమైనా నైపుణ్యాలు ఉంటే వివో లీడర్ కి మరియు ఎంపీడీవోకు చెప్పినట్లయితే దానికి సంబంధించిన ట్రైనింగ్ ఇప్పిస్తామని అలాగే మహిళలందరూ వ్యాపారాలు చేసి గొప్ప వ్యాపార వేత్తలుగా తయారు కావాలని అన్నారు. గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలను చూసి గ్రామ సర్పంచ్ ను అభినందించారు. మహిళలందరికీ మెడికల్ చెకప్ చేయాలని ఏఎన్ఎం కి ఆదేశించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీఈఓ శంకర్, డిపిఓ శ్రీనివాస్, డిఇఓ భోజన్న, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ సందీప్, తహసిల్దార్ ఎసరిత, ఎంపీడీవో రాథోడ్ రాధ,ఎంపీవో నసీరుద్దీన్, గ్రామ సర్పంచ్ ముఖేష్, ఉప సర్పంచ్ పోతుగంటి రవీందర్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ లో ఆవిష్కర్తలకు అండగా మార్చి 14న 'ఇన్నోవే షన్ పంచాయత్'

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 11, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో నూతన ఆవిష్కర ణలు, అంకురాలను ప్రోత్స హించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టిజిఐసి), విజయవంతమైన 'ఇన్నోవేషన్ పంచాయత్' కా ర్యక్రమాన్ని ఇప్పుడు ఆది లా బాద్ ప్రాంతానికి విస్తరిస్తోంది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్త లు, ఆవిష్కర్తలు వ్యవస్థాప కులను ఉద్దేశించిన ఈ కా ర్యక్రమం ఉ.10గంటలకు మా ర్చి (14, న) శనివారం నాడు అదిలాబాద్ కలక్టర్ ఆఫీసు లోని కాన్ఫిరెన్సు హాల్లో జరగ నుంది. అదిలాబాద్, అసిఫా బాద్ జిల్లాల నుండి ఆవిష్కర్త లను, వ్యవస్థాపకులను ప్రో త్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఇన్నో వేషన్ పంచాయత్' కార్యక్ర మం ఆవిష్కర్తలకు, వారికి అవసరమైన తోడ్పాటుకు మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించడానికి రూపొందిం చిన ఒక ప్రత్యేకమైన వేదిక. తమ ఆలోచన, ఆవిష్కరణ లేదా పారిశ్రామిక ప్రయాణం గురించి సందేహాలు ఉన్న ఏ వ్యక్తికైనా, రాష్ట్రంలోని వ్యవ స్థాపక నిపుణుల నుండి వ్య క్తిగత, మార్గదర్శకత్వం, సల హాలు పొందేందుకు ఇది ఒక గొప్ప అవకాశం. రాష్ట్ర రాజ ధాని వెలుపల ఉన్న వ్యవస్థా పకులు, ఆవిష్కర్తలకు వన రులు సమానంగా అందుబా టులో ఉండేలా, తక్షణ స్పష్ట మైన సహాయాన్ని అందించ డానికి ఈ కార్యక్రమాన్ని తీర్చి దిద్దాము. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు, నిపుణులతో నేరుగా చర్చించవచ్చు. వ్యా పారం లేదా సాంకేతిక సవా ళ్లను అక్కడికక్కడే పరిష్క రించడానికి మార్గదర్శకత్వం, ఆలోచన ధ్రువీకరణ నమూనా అభివృద్ధి, వ్యాపారాన్ని విస్త రించే ప్రక్రియపై సలహాలు, ప్ర భుత్వ కార్యక్రమాలు, ఇంక్యు బేషన్ సహాయాన్ని నేరుగా పొందడానికి కనెక్షన్‌లను సు లభతరం చేసే అవకాశం ఉంటుంది.